
RK అగ్ని న్యూస్
The Power Of Truth
9441533080 - 8309890844
జులై : 18 శుక్రవారం సంపుటి : 29 సంచిక : 164


2లో

ఇమ్మడి కాశీనాథ్ ను సన్మానించిన మార్కెట్ యార్డు కమిటీ

# రోగాలన్నీ ఇక్కడే ....!

- పట్టించుకోని పురపాలక సంఘం
- దృష్టి సారించని జల వనరుల శాఖ




(అగ్ని ప్రతినిధి, మార్కాపురం)

మార్కాపురం చెరువుకు నీరు తెచ్చే కొండేపల్లి కాలువ పట్టణంలో మురికి మయంగా మారిపోయింది. నీటి ప్రవాహం లేకపోవడంతో ఉన్న కొద్ది నీరు అక్కడే నిలిచిపోయింది. చుట్టుపక్కల నివాసం ఉండే ప్రజలు చెత్త, చెదారము, ప్లాస్టిక్ వ్యర్థాలు కాలువలో పడేయడంతో అత్యంత దయనీయ మైన స్థితిలో కాలువ దర్శనమిస్తుంది. ప్లాస్టిక్ వ్యర్థాలతో, మురికితో కాలువ లోని కొద్ది నీళ్లు మారిపోవడంతో పందులు స్వైర విహారం చేస్తుండగా, దోమలు తమ తడాఖా చూపిస్తున్నాయి. ఆర్టీసీ బస్టాండ్ నుండి కొండేపల్లి కి వెళ్లే రూట్ ఎన్ఎస్ నగర్ రోడ్డు మీదుగా వెళ్తుంటే ఈ కాలువ కనిపిస్తుంది. కాలువ మీద వేసిన చప్టా నుండి కాలువను ఎటు చూసినా ప్లాస్టిక్ వ్యర్థాలే కనిపిస్తూ ఉంటాయి. పురపాలక సంఘం

2లో

## గిద్దలూరు సొసైటీ బ్యాంకు చైర్మన్ గా

### బాధ్యతలు స్వీకరించిన దుత్త బాల ఈశ్వరయ్య




అగ్ని న్యూస్,గిద్దలూరు (జులై 17): పట్టణంలోని సొసైటీ బ్యాంకు చైర్మన్ గా గురువారం ఉదయం దుత్తా బాల ఈశ్వరయ్య పదవీ బాధ్యతలు చేపట్టారు. మొదటగా గిద్దలూరు పట్టణంలోని తెలుగు దేశం పార్టీ కార్యాలయంలో ఏపీ పబ్లిక్ అకౌంట్స్ కమిటీ సభ్యులు, గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి పూలమాల శాలువాలతో ఘన సన్మానించారు. ఎమ్మెల్యేకు నోట్ బుక్స్, పెన్నులు, స్కేల్స్, పెన్సిల్స్, జామెంట్రీ బాక్స్ లు, అందచేశారు.ఈ సందర్బంగా సొసైటీ బ్యాంకు చైర్మన్ గా బాధ్యతలు చేపట్టిన బాల ఈశ్వరయ్య కి శుభాకాంక్షలు తెలియచేశారు. అనంతరం గిద్దలూరు పట్టణంలోని సొసైటీ బ్యాంకులో ప్రత్యేక పూజలు నిర్వహించి పదవీ బాధ్యతలు స్వీకరించారు. త్రిమెన్ కమిటీ మెంబర్స్ అయిన బద్రి గోపాల్ రెడ్డి, చల్లగల్ల ఆనందరావు పదవీ బాధ్యతలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో గిద్దలూరు పట్టణ తెలుగుదేశం, జనసేన, బీజేపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీ నాయకులే

## ఇసుక అక్రమ విక్రయాలు చేస్తున్నారు

- కూటమి పాలనపై విరుచుకుపడ్డ ఎమ్మెల్యే తాటిపర్తి



అగ్ని న్యూస్, యర్రగొండపాలెం (జూలై 17): రాష్ట్రంలో కూటమి పాలన అత్యంత దారుణంగా వైఫల్యం అయిందని, ఇసుక అక్రమ రవాణాలో, అక్రమ అమ్మకాల్లో టిడిపి నాయకులే ప్రధాన పాత్ర పోషిస్తున్నారని యర్రగొండ పాలెం ఎమ్మెల్యే, వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి తాటిపర్తి చంద్రశేఖర్ తీవ్రంగా ఆరోపించారు. మార్కాపురం,యర్రగొండ పాలెం నియోజకవర్గాల్లో టిడిపి ఇన్చార్జి లే ఇసుక అక్రమ విక్రయాలు చేస్తున్నారంటూ ధ్వజమెత్తారు. గురువారం ఆయన వైసీపీ కేంద్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. యర్రగొండపాలెం లో టీడీపీ నాయకులు ఇసుక నిల్వ ఉంచి, టన్ను రు. 1100 కి విక్రయిస్తున్నారు అని అన్నారు. మార్కాపురం లో టీడీపీ ముఖ్య నాయకుడు, ఇసుక మాఫియా కి నాయకత్వం వహిస్తున్న వైనం మీకు కనిపించడం లేదా అని సీఎం చంద్రబాబు నాయుడు ని ఉద్దేశించి వ్యాఖ్యానించారు. తాటిపర్తి చంద్రశేఖర్ మాట్లాడుతూ

2లో

RK అగ్ని న్యూస్ The Power Of Truth
18 శుక్రవారం , జులై 2025

## ఇమ్మడి కాశీనాథ్ ను సన్మానించిన మార్కెట్ యార్డు కమిటీ

మొదటి పేజి తరువాయి ...

అగ్నిన్యూస్,మార్కాపురం(జులై17): జనసేన పార్టీ మార్కాపురం నియోజకవర్గ కార్యాలయం నందు మార్కాపురం మార్కెట్ యార్డు చైర్మన్ మాలపాటి వెంకటరెడ్డి, వైస్ చైర్మన్ దొండపాటి వెంకటేశ్వర్లు, జనసేన పార్టీ తరుపున మార్కాపురం మార్కెట్ యార్డు డైరెక్టర్స్ గా పిన్నెబోయిన లక్ష్మీ రాజ్యం, పూజా లక్ష్మీ, ప్రసాద్, చేతుల శ్రీనివాసులు, ఐనగంటి శైలజా నియామకమైన సందర్భంగా జనసేన పార్టీ మార్కాపురం నియోజకవర్గ ఇంచార్జ్ ఇమ్మడి కాశీనాథ్ ను మర్యాద పూర్వకంగా కలిసి సన్మానించడం జరిగింది.

## రోగాలన్నీ ఇక్కడే ....!

మొదటి పేజి తరువాయి ...

సాధారణ వీధుల్లో డ్రైనేజీ కాలువల శుభ్రం చేస్తూ రోడ్లు క్లీన్ చేస్తూ తన విధి నిర్వహిస్తుంది. మరి మార్కాపురం చెరువు నీరు తెచ్చే ఇరిగేషన్ కాలువలోని చెత్తను, ప్లాస్టిక్ వ్యర్థాలను ఎవరు తొలగించాలనేదే ప్రశ్న. ఇరిగేషన్ శాఖ అధికారులు కాలువ తెగిపోయి నీరు వృధా అవుతున్న పట్టించుకోరు.. కాలువలో చెత్తాచెదారం పేరుకు పోయినా పట్టించుకోరు.అసలు మేము ఒకరు ఉన్నామనే ధ్యాస కూడా వారికి లేదు ఇక పురపాలక సంఘం సిబ్బంది, కార్మికులకు ఉన్న పనే చాలా ఎక్కువగా ఉండడంతో, చెరువు కి నీరు తెచ్చే కాలువల్లో పూడిక తీసే పరిస్థితి లేకపోవడం గమనించొచ్చు. స్థానికంగా కాలువ పక్కన నివాసం ఉండే జనాల కే తెలుసు ఇక్కడ దోమల బెడద. ఒకసారి ఈ దృశ్యాలు చూస్తే ఇంత అధ్వాన్నంగా, పారిశుధ్యం ఇంత దరిద్రంగా ఉన్న ప్రాంతం మార్కాపురంలో మరొక చోట కనిపించదు. రోగాలన్నీ ఇక్కడే అంటూ ఇక్కడ జనం మొత్తుకుంటున్న వైనం కూడా కనిపిస్తుంది. జలవనరుల శాఖ అధికారులు, లేదా పురపాలక శాఖ అధికారులు స్పందించి కాలువలోని చెత్తను తొలగించాలని, ప్లాస్టిక్ వ్యర్థాలు పడవేయకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని పట్టణ ప్రజానీకం వేడుకుంటుంది. మరి స్థానిక ప్రజలు స్పందిస్తారో లేదో వేచి చూడాలి.

స్థాపితం : 2001
శ్రీ విద్య కోచింగ్ సెంటర్
బ్రాంచ్ -1 : ఆంజనేయ స్వామి గుడి ప్రక్కన
బ్రాంచ్ -2 : ఐడియల్ కాలేజి బజార్, మార్కాపురం
నవోదయ కోచింగ్
నవోదయ విద్యాలయంలో ...
6 వ తరగతి ప్రవేశం కొరకు శిక్షణ ఇవ్వబడును
నవోదయ / సైనిక్ స్కూల్ కోచింగ్ వలన విద్యార్థులకు మ్యాథ్స్ పైన గణనీయమైన పట్టు లభిస్తుంది మరియు లాజికల్ థింకింగ్ అలవడుతుంది.
అడ్మిషన్లు జరుగుచున్నవి
హాస్టల్ వసతి కలదు
DIRECTOR : Ch.Sreedhar, M.A.,B.Ed
Cell : 94407 07022

# టీడీపీ నాయకులే ఇసుక అక్రమ విక్రయాలు చేస్తున్నారు

మొదటి పేజి తరువాయి ...

కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక ఐఎఎస్, ఐపిఎస్ అధికారులు ఇంటిదారి పట్టారని విమర్శించారు. ఎస్పీ స్థాయి అధికారులు, ఉద్యోగాలు చేయలేక రిజైన్ చేస్తున్నారు అని అన్నారు. కూటమి పాలన తో జనం విసిగి వేసారి పోతున్నారని పేర్కొన్నారు.

## నీటి సమస్యపై కమీషనర్ ను కలిసిన బీజేపీ ఇంచార్జి కృష్ణారావు



అగ్ని న్యూస్,మార్కాపురం(జులై 17): పట్టణంలో కొన్ని వార్డులలో మంచినీరు సరఫరా ఆగిందని, ప్రజలు తన దృష్టికి తీసుకురావడం జరిగిందని బిజెపి నియోజకవర్గ ఇన్చార్జి పివి కృష్ణారావు తెలిపారు. ఈ విషయంపై మార్కాపురం మున్సిపల్ కమిషనర్, డి ఈ, ఏఈ లను కలిసి ప్రజలకు ఇబ్బంది లేకుండా మంచినీటి సరఫరాను పునరుద్ధరించేటట్లు చర్యలు చేపట్టాలని కోరడం జరిగిందనీ అన్నారు. మున్సిపల్ కార్మికుల సమ్మె కారణంగా ఈ విధంగా జరుగుతుందని, ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకొని వారి సమస్యలు పరిష్కరించి చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే ప్రజలు కడుతున్న పన్నులతో వర్కర్స్ జీతాలు తీసుకుంటున్నారని ఇది గమనించి కార్మికులు ప్రజలను ఇబ్బంది పెట్టకుండా వారి నిరసన తెలియజేయాలని పివి కృష్ణారావు కోరారు.

## దొరికిన బ్యాగ్ ను పోలీసులకు అప్పగించిన కౌన్సిలర్ కరిముల్ల




అగ్నిన్యూస్,మార్కాపురం(జులై 17): మున్సిపాలిటీ కౌన్సిలర్ షేక్ కరిముల్లాకు గురువారం రాత్రి 07.00 గంటల సమయంలో కంభం రోడ్డులోని ఆంజనేయ స్వామి గుడి దగ్గర గల హెూటల్ లో ఒక బ్యాగ్ దొరక గా, దానిని కరిముల్ల మార్కాపురం టౌన్ పోలీస్ స్టేషన్ నందు అప్పగించడమైనది.సదరు బాగ్ ని టౌన్ ఎస్సై పరిశీలించి వాటిని మార్కాపురం టౌన్ లో కరెంట్ ఆఫీస్ వెనుక వైపు నివాసం నివాసం ఉంటున్న షేక్ మహమ్మద్ రఫీ, మాజీ ఆర్మీ అనునతనివి గా గుర్తించి తన యొక్క ఆర్మీ ఐ డి కార్డు,ఇతర వివరాలు గల రికార్డులు ఫైల్ లు గల బ్యాగ్ ను శుక్రవారం అతని భార్యకు ఎస్సై అప్పగించారు.

అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

## బూత్ లెవెల్ లో బీఎల్ ఓ లదే కీలక పాత్ర




### - బూత్ లెవెల్ అధికారులకు శిక్షణ కార్యక్రమంలో తహసిల్దార్ పులి శైలేంద్ర కుమార్

అగ్ని న్యూస్,పెద్దారవీడు (జులై 17): బూత్ లెవెల్ లో బీఎల్ఓ లదే కీలక పాత్ర అని పెద్దారవీడు ఎమ్మార్వో శైలేంద్ర కుమార్ అన్నారు.ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా జిల్లా ఎన్నికల అధికారి ఆదేశాల ఎలక్ట్రోరల్ రిజిస్ట్రేషన్ అధికారి ఆదేశాల మేరకు పెద్దారవీడు ఎమ్మార్వో శైలేంద్ర కుమార్ ఆధ్వర్యంలో తహసిల్దార్ కార్యాలయంలో మండల బీఎల్ఓ లకు ఒకరోజు శిక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.ఓటర్ నమోదు పత్రాలను ఏ విధంగా పూర్తి చేయుట, వారి యొక్క విధులు ఏ విధంగా నిర్వర్తించాలి. క్లెయిమ్స్ ఎంక్వయిరీ, శిక్షణపై ఎలక్షన్ డీటీ భాస్కర్ రెడ్డి శిక్షణ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో పెద్దారవీడు డిప్యూటీ తహసిల్దార్ రామకృష్ణ, ఆర్ ఐ గోపి, పంచాయతీ సెక్రెటరీ లు, వీఆర్వోలు, బిఎల్ఎలు పాల్గొన్నారు.

## మార్కెట్ యార్డ్ చైర్మన్లకు నియామక పత్రాలు అందజేత



అగ్నిన్యూస్,గిద్దలూరు(జులై17): పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏపీ పబ్లిక్ అకౌంట్స్ కమిటీ సభ్యులు, గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డిని గిద్దలూరు, కంభం మార్కెట్ యార్డ్ కమిటీ చైర్మన్లు మర్యాద పూర్వకంగా కలిశారు.గిద్దలూరు మార్కెట్ యార్డ్ చైర్మన్ కమిటీ గా నియమితులైన బైలడుగు బాలయ్య యాదవ్ కు, కంభం మార్కెట్ యార్డ్ కమిటీ చైర్మన్ కమిటీ గా నియమితులైన పూనూరు భూపాల్ రెడ్డికి, కార్యవర్గ సభ్యులకు ఎమ్మెల్యే అశోక్ రెడ్డి నియామక పత్రాలు అందచేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నూతనంగా పదవి బాధ్యతలు చేపట్టిన కమిటీ చైర్మన్లు, కార్యవర్గ సభ్యులకు శుభాకాంక్షలు తెలుపుతూ, ప్రతి ఒక్కరూ కష్టపడి పనిచేసి కూటమి ప్రభుత్వానికి మంచి పేరు తేవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో గిద్దలూరు, కంభం మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్లు గోడి ఓబుల్ రెడ్డి, తోట మహాలక్ష్మి, కార్యవర్గ సభ్యులు, జడ్పీటీసీ సభ్యులు బుడత మధుసూదన్, కూటమి నాయకులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేయాలి



### - మండల పట్టణ కమిటీలను పూర్తి చేయాలి
### - జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ షేక్ సైద

అగ్ని న్యూస్,మార్కాపురం (జులై 17):కాంగ్రెస్ పార్టీని సంస్థగతంగ బలోపేతం చేయాలని, త్వరలోనే మండల పట్టణ కమిటీలను ఏర్పాటు చేయాలని, ప్రజా సమస్యలపై కాంగ్రెస్ పార్టీ ఉద్యమిస్తుందని గురువారం మార్కాపురం పట్టణం లో జరిగిన పట్టణ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మార్కాపురం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ షేక్ సైదా అన్నారు.ఈ నెలాఖరులోపు మండల, పట్టణ కమిటీల కార్యవర్గాలను పూర్తి చేయాలని, పార్టీలోనికి యువ రక్తాన్ని తీసుకురావాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని ఆయన అన్నారు.త్వరలోనే మార్కాపూర్ పట్టణంలో గత కొంతకాలంగా అపరిష్కృతంగా ఉన్న ప్రజా సమస్యలపై కాంగ్రెస్ పార్టీ ఉద్యమిస్తుందని, రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ, మంచినీటి సౌకర్యం, చెరువుగట్టు పై రోడ్డు వెడల్పు, నిలిచిపోయిన షాదీ ఖానా సత్వర నిర్మాణం పూర్తి, తదితర సమస్యలపై కాంగ్రెస్ పార్టీ ఉద్యమిస్తుందని ఈ సమావేశంలో తీర్మానించడమైనది.ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సయ్యద్ ఇమ్రాన్, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు షేక్ రెహనాబాను, జిల్లా మైనార్టీ కాంగ్రెస్ అధ్యక్షులు అబ్దుల్ షంషీర్, ప్రధాన కార్యదర్శి షేక్ మహబూబ్ వలి, జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి షేక్ సుభాని, తర్లుపాడు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షేక్ హుస్సేన్, మైనార్టీ నాయకులు షేక్ ముజీబ్, కొండయ్య, యూసుఫ్ తదితరులు పాల్గొన్నారు.



## మంత్రి నారా లోకేష్ ను కలిసిన బీజేవైఎం రాష్ట్ర ఐటి సెల్ కన్వీనర్ జీవి రెడ్డి

అగ్నిన్యూస్,తాడేపల్లి(జులై17): తాడేపల్లిలోని మంత్రి నారా లోకేష్ స్వగృహం నందు బీజేవైఎం రాష్ట్ర ఐటీ సెల్ కన్వీనర్, విజయవాడ జిల్లా ఇన్చార్జ్ గుంటక వెంకటేశ్వర రెడ్డి ఎన్డీఏ కూటమి మంత్రి నారా లోకేష్ ను మర్యాదపూర్వకంగా కలిసి ఎర్రగొండపాలెం నియోజక వర్గంలోని పలు సమస్యలను వివరించారు.ఈ సందర్భంగా జీవి రెడ్డి మాట్లాడుతూ ఎర్రగొండపాలెం నియోజకవర్గంలో అనేక సమస్యలపై మంత్రి నారా లోకేష్ దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని అన్నారు. అదేవిధంగా బిజెపి నాయకులకు తెలుగుదేశం పార్టీ నాయకులు ప్రాధాన్యత ఇవ్వకపోగా ప్రభుత్వ కార్యక్రమాలకు దూరం పెడుతున్నారని అన్నారు. కూటమి ప్రభుత్వంపై బురదజల్లే యత్నంగా ఇంట్లో వాడే పెట్టే కంట్లో పుల్ల అనే సామెతగా కొంతమంది నాయకులు నియోజకవర్గంలో వ్యవహరిస్తున్నారని అన్నారు. కూటమి ప్రభుత్వం అంటే అన్ని పార్టీలను కలుపుకొని పోతూ ఐక్యతగా ప్రజలకు సుపరిపాలన అందించడమే లక్ష్యం అని కానీ కొంతమంది నాయకులు అలా చేయకుండా వారి ధోరణిలో వాళ్లు వెళ్లడం వలన కూటమి ప్రభుత్వానికి చెడ్డ పేరు తీసుకొస్తున్నారని లోకేష్ కి తెలియజేశారు. క్రింది స్థాయి కొంతమంది నాయకుల ఒంటెద్దు పోకడ వలన ఇలాంటి సమస్యలు తలెత్తుతున్నాయని వాటిని నివారించకుంటే కూటమి ప్రభుత్వం (మనం) ఇబ్బంది పడతామని ఒకసారి వీటిమీద దృష్టి సారించాలని మంత్రి కి వివరించారు. అలానే మార్కాపురం జిల్లా వీలైనంత త్వరగా ప్రకటించి, వెలుగొండ ప్రాజెక్టును పూర్తి చేసి ప్రకాశం జిల్లా ప్రజలకు తాగు, సాగునీటిని అందించాలని కోరారు.అలానే నియోజకవర్గ, పశ్చిమ ప్రకాశం సమస్యలపై మంత్రి నారా లోకేష్ తో చర్చించడం జరిగిందని తెలిపారు.


ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :
అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

## బిజెపి కృష్ణారావును సన్మానించిన ఏఎంసీ చైర్మన్ మాలపాటి వెంకటరెడ్డి



అగ్నిన్యూస్,మార్కాపురం(జులై17):మార్కాపురం ఏఎంసీ చైర్మన్ గా బాధ్యతలు స్వీకరించిన మాలపాటి వెంకటరెడ్డి భారతీయ జనతా పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ పీవీ కృష్ణారావును ధన్యవాదాలు తెలుపుతూ శాలువా పూలమాలతో సత్కరించారు. అదేవిధంగా ఏఎంసీ చైర్మన్ గా బాధ్యతలు చేపట్టిన మాలపాటి వెంకటరెడ్డిని పివి కృష్ణారావు సన్మానించారు. ఈ సందర్భంగా పివి కృష్ణారావు మాట్లాడుతూ మార్కెట్ యార్డ్ చైర్మన్ గా మాలపాటి వెంకటరెడ్డి బాధ్యతలు చేపట్టడం ఎంతో ఆనంద దాయకమని, రైతుబిడ్డగా ఆయనకు రైతుల సమస్యల పట్ల అవగాహన కలిగి ఉన్న వ్యక్తికి ఈ బాధ్యతను అందించడం శుభసూచికమని అన్నారు. మీ బాధ్యతను మీరు నిర్విరామంగా కొనసాగించి రైతులకు న్యాయం జరిగే విధంగా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ డైరెక్టర్ శాతరాజు పల్లి ప్రవీణ్ కుమార్, జనసేన నాయకులతో పాటు పలువురు ప్రముఖ నాయకులు ఉన్నారు.

## జిల్లా స్థాయి బ్యాడ్మింటన్ పోటీల్లో సాయి బాలాజీ విద్యార్థుల ప్రతిభ




అగ్ని న్యూస్,మార్కాపురం (జులై 17): ఈనెల 12 13 తేదీల్లో ఒంగోలులో జరిగిన 52వ ప్రకాశం జిల్లా స్థాయి బ్యాడ్మింటన్ పోటీల్లో శ్రీ సాయి బాలాజీ విద్యార్థులు తమ ప్రతిభను చాటారు. కె వి అభిలాష్ అండర్ 19 డబుల్ విభాగంలో విన్నర్ గా నిలవగా డి త్రిభువన శ్రీ అండర్ 17 సింగిల్స్ లో ద్వితీయ బహుమతి డి త్రిభువన శ్రీ అండర్ 17 డబుల్ లో, అండర్ 19 లో విన్నర్ గా ప్రథమ బహుమతి సాధించినందుకు వారిని పాఠశాల యాజమాన్యం ఉపాధ్యాయ ఉపాధ్యాయేతర సిబ్బంది అభినందించారు. పాఠశాల ప్రిన్సిపాల్ మస్తాన్ వలి మాట్లాడుతూ మా పాఠశాల పిడి వలి, పిఈటి వెంకటేశ్వర్లు సూచనల ను వారి తల్లిదండ్రుల సహాయ సహకారాలతో పాఠశాల విద్యార్థులు ఈ ఘనత సాధించారని కొనియాడారు. సయ్యద్ ముస్తాఖీమ్ అండర్ 17 లో తృతీయ బహుమతి సాధించినట్లు మస్తాన్ వలి తెలిపారు.

## అంత్యక్రియలకు ఆర్థిక సహాయం చేసిన బిసివై పార్టీ



అగ్నిన్యూస్,గిద్దలూరు(జులై17): నగర పంచాయతీ పరిధిలోని ఏబీయం పాలెంలో నివాసముండే కటికల సైమన్ నిన్న రాత్రి అనారోగ్యంతో మృతి చెందాడు. సైమన్ కుటుంబం చాలా పేద కుటుంబం. కూలి పనులకు వెళ్తే కానీ ఇల్లు గడవదు. దీంతో వారి ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగానే ఉంది. ప్రస్తుతం కుటుంబ సభ్యులు సైమన్ అంతక్రియలు పూర్తిచేసేందుకు ఆర్థిక వనరులు లేక అవస్థలు పడుతున్నారు. దయ కలిగిన దాతలు మా కుటుంబాన్ని ఆదుకొని తోచిన ఆర్థిక సహాయాన్ని అందించాలని సైమన్ కుటుంబ సభ్యులు సోషల్ మీడియాలో వేడుకుంటున్నారన్న విషయాన్ని భారత చైతన్య యువజన పార్టీ అధ్యక్షులు బోడె రామచంద్ర యాదవ్ అభిమాని మల్లెబోయిన వినోద్ కుమార్ సోషల్ మీడియా ద్వారా విషయం తెలుసుకుని అంత్యక్రియలను మొత్తం నేను నిర్వహిస్తాను అని చెప్పి మానవతా దృక్పథంతో ముందుకు వచ్చి బాధిత కుటుంబసభ్యులకు 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందచేస్తాను అని ముందుకు వచ్చారు. అలాగే అమ్మ ఫౌండేషన్ స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యులు,కోశాధికారి పి.సుధాకర్ యాదవ్ ద్వారా 3000 రూపాయలు టోటల్ గా ఎనిమిదివేల రూపాయలును బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి భారత చైతన్య యువజన పార్టీ గిద్దలూరు నియోకవర్గ సమన్వయ కర్త కమ్మనేతుల విజయరామరాజు నగదును అందచేశారు.ఈ కార్యక్రమానికి సహకరించిన దాతలకు అందరికీ సైమన్ కుటుంబ సభ్యులు ధన్యవాదలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బి సి వై పార్టీ కార్యకర్తలు వెంకటేష్ , రామకృష్ణ ,హరికృష్ణ, వెంకీ, రవి, కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.



## 43,100 రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును పంపిణీ చేసిన ఎమ్మెల్యే సతీమణి కందుల వసంతమ్మ

అగ్నిన్యూస్,మార్కాపురం(జులై17): దరిమడుగు గ్రామంలో గురువారం ఇటీవల కాలంలో గుండె జబ్బుతో ఇబ్బంది పడిన నల్లారెడ్డి వెంకటేశ్వర్ రెడ్డి కి 43,100 రూపాయల చెక్కును ఎమ్మెల్యే సతీమణి కందుల వసంతమ్మ పంపిణీ చేయడం జరిగింది. ఆరోగ్యమే మహాభాగ్యం, ఆరోగ్యవంతమైన వ్యక్తులతోనే ఆనందమయ సమాజం, వాటి తోనే అత్యుత్తమ అభివృద్ధి సాధ్యం అని, శారీరకంగా,మానసికంగా ఆరోగ్యంగా ఉంటేనే, ఉల్లాసంగా ఉత్సాహంగా జీవించగలం, కష్టపడగలం, జీవితాన్ని సాఫల్యం చేసుకోగలం అని తెలిపారు.కుటుంబంలో ఒకరు అనారోగ్యం పాలయితే, కుటుంబం మొత్తం కలత చెందుతుంది, మీ కుటుంబంలో వ్యక్తి అనారోగ్యానికి గురికావడం నిజంగా బాధాకరం అని,మీకు కష్టం ఎదురైనప్పుడు, మీ కుటుంబాన్ని పెద్దకొడుకుగా ఆదుకుంటానని మాటిచ్చాను . ఆ మాట ఇప్పుడు నిలుపుకుంటున్నానని ఆసుపత్రి ఖర్చుల కోసం, నా వంతుగా మీకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి రూ.43100 మంజూరు చేస్తున్నాను ఈ మొత్తాన్ని చెక్కు ద్వారా మీకు పంపిస్తున్నాననీ తెలిపారు.ఈ సహాయం, మిమ్మల్ని సత్వరంగా సంపూర్ణ ఆరోగ్యవంతుల్ని చేసి, మీ కుటుంబసభ్యులతో కలిసి ఆనందంగా జీవించేలా ఉపయోగ పడుతుందని ప్రగాఢంగా విశ్వసిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో టిడిపి మాజీ మండల పార్టీ అధ్యక్షులు జవ్వాజి రామానుజుల రెడ్డి, గ్రామ అధ్యక్షులు జవ్వావెంకట రామానుజుల రెడ్డి ముదిరెడ్డి భాస్కర్ రెడ్డి, నల్లారెడ్డి కృష్ణారెడ్డి, ముదిరెడ్డి అశోక్ రెడ్డి, గుమ్మ నాగార్జున, సంపంగుల సుబ్బారావు, ముప్వ కొండలు, గుమ్మ రాముడు, గుమ్మ సుబ్బారావు మహిళా సభ్యురాలు గొలమారు మల్లీశ్వరి, చేబ్రోలు పెద్దక్క, పాల్గొన్నారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :
అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

## సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే సతీమణి వసంతమ్మ




అగ్నిన్యూస్,మార్కాపురం(జులై17):శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి సతీమణి  కందుల వసంత లక్ష్మి గురువారం మార్కాపురం పట్టణం, మండలాలకు చెందిన 19 మంది పేషెంట్లకు సీఎం సహాయనిధి చెక్కులను స్వయంగా వారిఇంటికి వెళ్లి  అందజేశారు. మార్కాపురం పట్టణంలోని అవంచ వి ఎస్ ఎస్ ఎస్ రేవంత్ కు 1,00,000, చెప్పలి ఆంజనేయులుకు 37,712, దాసరి సీతకి 92,226,దూదేకుల అబ్దుల్ రెహమాన్ కు 70,227, గుండారెడ్డి వితేష్ రెడ్డికి 37,302,కొప్పరపు సుశీలమ్మ కు 82,096,కుమ్మరపల్లి పోతులూరయ్య కు 25,000,మూర్తి లక్ష్మీనారాయణ కు 74,785, నాయని రమేష్ కు 60,742 రూపాయల చెక్కులు అందజేశారు. అలాగే పంబి త్రివేణికి 26,218,పొడతరపు పాలంకయ్యకి45,000,పోలేపల్లి వెంకటలక్ష్మి సుప్రియకి 40,000,యామ శ్రీనుకి 65,000,యేర్వ వెంకట రెడ్డికి 1,61,894మొత్తం 9,18,202 రూపాయలు అందజేశారు.మార్కాపురం మండలంలో షేక్ మహమ్మద్ అఫాన్ కు 35,000,సూరెడ్డి వెంకట నారాయణమ్మకి 94,520, నల్లారెడ్డి వెంకటేశ్వర రెడ్డికి 43,100,నాలి రాజశేఖర్ కు 31,377,ముప్వా రాజమ్మకు 40,350, మొత్తం 2,44,347 రూపాయలు అందజేశారు. మొత్తంగా 19 మంది పేషెంట్లకు 11,62,549 రూపాయలను స్వయంగా వారి ఇంటికి వెళ్లి అందించారు.

## అట్టహాసంగా స్కూల్ లైఫ్ సినిమా ప్రీ రిలీజ్ వేడుక....




### - హీరో పులివెందుల మహేష్ మరిన్ని సినిమాలు చేయాలి
### - సినీ నటుడు....మాజీ డి ఆర్ డి యు సి సి మెంబర్ ఎం ఎన్ రెడ్డి

(అగ్ని ప్రతినిధి,కడప) ప్రొడ్యూసర్,డైరెక్టర్,హీరో గా పులివెందుల మహేష్,హీరోయిన్ సావిత్రి నటించిన స్కూల్ లైఫ్ సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్ కార్యక్రమం కడప పట్టణం లోని ఎస్ వి ఇంజనీరింగ్ కళాశాల నందు గురువారం ఘనంగాజరిగింది. హీరో పులివెందుల మహేష్ ఆహ్వానం మేరకు ముఖ్య అతిధులుగా సినీ నటుడు,మాజీ డి ఆర్ డి యు సి సిమెంబర్ ఎమ్ ఎన్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్ ఎన్ రెడ్డి మాట్లాడుతూ అతి తక్కువ కాలం లో పులివెందుల మహేష్ హీరో గా ఎదిగారని తెలిపారు..భవిష్యత్తులో మరిన్ని సినిమాలు చేసి,తాను పుట్టిన పులివెందుల గడ్డకు మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని ఆకాంక్షించారు..అనంతరం ఎమ్ ఎన్ రెడ్డి, హీరో పులివెందుల మహేష్ ను దుశ్శాలువాలతో ఘనంగా సన్మానించారు..ఈ కార్యక్రమం లో ఎమ్ ఎన్ రెడ్డి,రాజేష్,దుర్గ,పాణ్యం గురు, శేఖర్, బ్రహ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

అగ్ని దిన పత్రికలో  మీ ఇష్టమైన వారికి జన్మదిన  శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే   only soft copy

## బూత్ లెవెల్ అధికారులకు ఓరియంటేషన్ కార్యక్రమం



అగ్నిన్యూస్,పెద్దారవీడు(జూలై17): యర్రగొండపాలెం అసెంబ్లీ నియోజక వర్గంలోని పెద్దారవీడు మండలంలో నియోజక వర్గ ఎన్నికల అధికారి యం.వి. సత్యనారాయణ,పెద్దారవీడు మండల తహశీల్దారు పి.శైలేంద్ర కుమార్ అధ్యక్షతన ఎలక్షన్ డిప్యూటీ తహశీల్దారు, బి.వి. భాస్కర్ రెడ్డి, ఎలక్షన్ సీనియర్ సహాయకులు,పి.వి. శివ ప్రసాద్, కె.వెంకట కృష్ణా రెడ్డి, మాస్టర్, ట్రైనర్ ద్వారా అందరు బూత్ లెవెల్ అధికారులు, సూపర్ వైజర్లతో ఓరియంటేషన్ ప్రోగ్రాం నిర్వహించడమైనది. ఈ ప్రోగ్రాం నందు ఎలక్షన్ కమీషన్ అఫ్ ఇండియా వారి సూచనల ప్రకారం ఆర్ పి యాక్ట్ 1950 సెక్షన్లు, బూత్ లెవెల్ ఏజెంట్లు, బూత్ లెవెల్ అవర్నేస్ గ్రూప్ ల గురంచి బి ఎల్ ఓ యాప్ ల గురించి తెలియజేయడమైనది. ఆన్ లైన్ ద్వారా బూత్ లెవెల్ అధికారులకు పరీక్ష నిర్వహించి అనంతరం ప్రతి ఒక్క బి ఎల్ ఓ కు ట్రైనింగ్ ప్రోగ్రాం నకు సంబంధించి సర్టిఫికేట్ అందజేశారు.

## 19 న  బాబు షూరిటీ- మోసం గ్యారంటీ నియోజకవర్గ స్థాయి సమావేశం



అగ్నిన్యూస్, యర్రగొండపాలెం (జులై17):ఈ నెల 19 న శనివారం ఉదయం 10 గంటలకు స్థానిక వైష్ణవి గార్డెన్స్ నందు శాసనసభ్యులు తాటిపర్తి చంద్రశేఖర్ అధ్యర్యంలో రీకాలింగ్ బాబు, బాబు షూరిటీ- మోసం గ్యారంటీ నియోజకవర్గ స్థాయి సమావేశం, నియోజకవర్గ స్థాయిలో ఐదు మండలాల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశం జరగనుందని వైసీపీ నాయకులు తెలిపారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా,మాజీ మంత్రి, ఉమ్మడి ప్రకాశం జిల్లా రీజినల్ కో-ఆర్డినేటర్ కారుమూరి వెంకట నాగేశ్వరరావు, జిల్లా జడ్ పి చైర్ పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, జిల్లా వైఎస్ఆర్ పార్టీ అధ్యక్షులు, దర్శి శాసనసభ్యులుడా.బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి, ఒంగోలు వైఎస్ఆర్సీపీ పార్లమెంట్ పరిశీలకులు బత్తుల బ్రహ్మానంద రెడ్డి లు హాజరవనున్నారని కావున ఈ కార్యక్రమానికి యర్రగొండపాలెం నియోజకవర్గంలోని రాష్ట్ర నాయకులు,జిల్లా నాయకులు, మండల పార్టీ అధ్యక్షులు, ఎంపీపీలు,జడ్పీటీసీ సభ్యులు,సర్పంచ్ లు,ఎంపీటీసీ సభ్యులు, వార్డు మెంబర్లు, సచివాలయ కన్వీనర్లు, గృహసారదులు, అనుబంధ విభాగాల నాయకులు, గ్రామ పార్టీ నాయకులు, వైఎస్ఆర్సీపీ నాయకులు పాల్గొనీ జయప్రదం చేయాలని కోరారు.

# మెట్టు ఆధ్వర్యంలో సు పరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం



అగ్నిన్యూస్,పెద్దారవీడు (జులై17): నియోజకవర్గం టీడీపీ ఇంచార్జి గూడూరి ఎరిక్ష న్ బాబు ఆదేశాల మేరకు పెద్దారవీడు మండల టీడీపీ అధ్యక్షులు మెట్టు శ్రీనివాస రెడ్డి ఆధ్వర్యంలో మండలంలోని యస్.కొత్తపల్లి గ్రామంలో మండల టీడీపీ నాయకుల బృందం సుపరిపానలో తొలి అడుగు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల టీడీపీ అధ్యక్షులు మెట్టు శ్రీనివాస రెడ్డి,మండల పార్టీ మాజీ అధ్యక్షులు, క్లస్టర్ ఇంచార్జి గొట్టం శ్రీనివాస రెడ్డి ఆధ్వర్యంలో డోర్ టు డోర్ నిర్వహించి, మై టీడీపీ యాప్ ఎలా ఉపయోగించాలో కే ఎస్ ఎస్, బూత్ ఇంచార్జి లకు వివరించటం జరిగింది. అలాగే సుపరిపాలనలో భాగంగా ప్రతి ఒక్కరూ సంతోషం వ్యక్తం చేస్తున్నారని, సంక్షేమం, అభివృద్ధి దిశగా రాష్ట్రం ప్రయాణిస్తుందని తెలిపారు. అనంతరం ఇంటింటికి వెళ్లి కరపత్రాలను పంపిణీ చేసి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అయిన తల్లికి వందనం, దీపం పథకం,అభివృద్ధి కార్యక్రమాలను మండల నాయకుల బృందం ప్రజలకు వివరించారు. ఈకార్యక్రమంలో పెద్దారవీడు మండల టీడీపీ అధ్యక్షులు మెట్టు శ్రీనివాస రెడ్డి,మండల పార్టీ మాజీ అధ్యక్షులు గొట్టం శ్రీనివాస రెడ్డి,ఎంపీటీసీ దండా వెంకటేశ్వర రెడ్డి,జిల్లా సాంస్కృతిక అధ్యక్షులు వెన్నా బోడి రెడ్డి,గుమ్మా అచ్చయ్య, మాజీ ఎంపీపీ చంద్రగుంట్ల నాగేశ్వరరావు, తిరుమరెడ్డి చిన్న వెంకట రెడ్డి,తిరుమలరెడ్డి వెంకటేశ్వర రెడ్డి, చంద్ర శేఖర్ రెడ్డి, నాగరాజు, ఆవుల సుబ్బారావు, వెన్నా లక్ష్మి రెడ్డి, కాళంగి సత్యనారాయణ, కృష్ణ రెడ్డి, ఆనెకొళ్ళ శ్రీనివాస రెడ్డి, యస్. కొత్తపల్లి గ్రామ టీడీపీ సీనియర్‌నాయకులు,కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు.



వాల్మీకి బోయ సంఘం జిల్లా కార్యదర్శి గా ఎన్నికైన మండ్లా ఆంజనేయులు ను, అలాగే పుట్టినరోజు జరుపుకుంటున్న అడ్వకేట్ భూపని కాశయ్య లకు అభినందనలు తెలిపిన సంఘం నాయకులు - అగ్ని న్యూస్, మార్కాపురం.

పంతులు
మెస్
ఆర్‌టిసి బస్టాండ్ దగ్గర, మార్కాపురం

# బీసీలకు ప్రధాన అడ్డంకిగా ఉన్న క్రిమిలేయర్ ను తొలగించాలి



- జాతీయ బీసీ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి పి ఎల్ పి యాదవ్

అగ్ని న్యూస్, విజయవాడ (జులై 17): దేశవ్యాప్తంగా బీసీలకు ప్రధాన అడ్డంకిగా ఉన్న క్రిమిలేయర్ ను తొలగించాలని జాతీయ ఓబిసి కమిషన్ చైర్మన్, మాజీ కేంద్ర మంత్రి గంగారాం అహిర్ కు జాతీయ బీసీ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి పి ఎల్ పి యాదవ్ విన్నవించారు. విజయవాడ లో గురువారం నిర్వహించిన బీసీ సంక్షేమ సంఘం జాతీయ మహాసభ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ బీసీలకు ఉన్నటువంటి ఈ క్రిమిలేయరు ఇబ్బంది నుంచి జాతీయ ఓబీసీ కమిషన్ గా మీరు విని విచారించి దానిని తక్షణమే తొలగించేలా ప్రధానమంత్రి తో చర్చించాలని మీతో పాటు రాజ్యసభ సభ్యులు బీద మస్తాన్ రావు యాదవ్, సత్యనారాయణ, ఇరువురు కేంద్ర స్థాయిలో తీవ్రంగా ప్రయత్నం చేసి ఈ సమస్య నుండి బీసీలను బయట పడేయాలని కోరారు. సరైన అవగాహన లేని రెవెన్యూ అధికారుల కారణంగా సంపన్న సేన కిందికి రాని వాళ్లను సైతం సంపన్న శ్రేణి గా పరిగణిస్తూ ఓబీసీ రిజర్వేషన్ పొందకుండా జనరల్ కేటగిరి కింద ఏ ఉద్యోగానికైనా దరఖాస్తు చేసిన పక్షంలో అన్యాయం జరుగుతున్నటువంటి పరిస్థితి ఈ దేశంలో ఉందని పేర్కొన్నారు. తీవ్రస్థాయిలో అలజడి చెందుతున్న బీసీల మనోభావాలను గౌరవిస్తూ గంగారాం ఆహేర్ తీవ్రంగా శ్రమించి రద్దు పరిస్తే బీసీల పాలిట దేశ చరిత్రలో దేవుడిగా మిగిలిపోతారని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రులు సత్య కుమార్ యాదవ్, కొల్లు రవీంద్ర, మాజీ ఎంపీ కొనకళ్ళ నారాయణ, మాజీ ఎమ్మెల్సీలు జంగా కృష్ణ మూర్తి మరికొందరి తో పాటు ఢిల్లీ, మహారాష్ట్ర, కర్ణాటక, తమిళనాడు, ఒరిస్సా, తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాల అధ్యక్షులు నాయకులు, బీసీ సంక్షేమ సంఘం జాతీయ రాష్ట్ర నాయకులు ఈ సమావేశం లో ప్రసంగించారు.

# రాష్ట్ర అభివృద్ధి - ప్రజా సంక్షేమమే కూటమి లక్ష్యం



- సు పరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో ఎమ్మెల్యే ముత్తుముల


అగ్నిన్యూస్,గిద్దలూరు(జులై17): రాష్ట్ర అభివృద్ధి- ప్రజా సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి పేర్కొన్నారు. సు పరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి రాచర్ల మండలంలోని చిన్నగానిపల్లె, కాల్వపల్లె గ్రామాలలో పార్టీ శ్రేణులతో కలిసి పాల్గొన్నారు ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి ఏడాది పాలనలో కూటమి ప్రభుత్వం ప్రజలకు చేసిన సంక్షేమం, అభివృద్ధిని ప్రజలకు వివరించి, కరపత్రాలను పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వం రాష్ట్రాన్ని ఆర్థికంగా దివాలా తీయించిందని, అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తొలి ఏడాదిలో ఇచ్చిన హామీలకు కట్టుబడి కుటుంబంలో ఎంతమంది విద్యార్థులు ఉన్న అంతమంది విద్యార్థులకు తల్లికి వందనం పథకాన్ని అమలు చేశారని ప్రతి విద్యార్థి తల్లులు ఖాతాల్లో నగదును జమ చేశారని, ఎన్టీఆర్ భరోసాపెన్షన్లు ప్రతీ నెల ఒకటవ తేదీన వృద్ధులు, వితంతువులకు నెలకు రూ. 4 వేలు, దివ్యాంగులకు రూ. 6 వేలు, పూర్తి అంగవైకల్యం ఉన్న వారికీ 15 వేల రూపాయలు ఇస్తున్నామన్నారు. ప్రతి కుటుంబానికి సంవత్సరానికి మూడు గ్యాస్ సిలిండర్ లు ఇస్తున్నారని, యువతకు 16,347 పోస్టుల తో డీఎస్సీ నియామకాలు త్వరలోనే చేపట్టబోతున్నారని, పారిశ్రామిక రంగంలో 8.5 లక్షల మంది ఉద్యోగాల కల్పనకు ఒప్పందాలు జరిగాయని అన్నారు. ఆగస్టు 15 నుండి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రైతు సంక్షేమం కొరకు కేంద్రంతో పాటు రాష్ట్ర నిధులు జోడించి అన్నదాత సుఖీభవ పథకం త్వరలోనే ప్రారంభం అవుతుందని అన్నారు. అన్న క్యాంటీన్లను పునరుద్ధరించి కేవలం రూ. 5 రూపాయలోనే నాణ్యమైన భోజనం అందిస్తున్నారని అన్నారు. ఒక్క సంవత్సరంలోనే రాష్ట్రానికి పలు బహుళ కంపెనీలను తీసుకువచ్చి వేల సంఖ్యలో ఉద్యోగ కల్పన చేశారని అన్నారు. గత వైసిపి పాలకులు, పూర్తికాని వెలుగొండ ప్రాజెక్టును జాతికి అంకితం చేశామని ప్రకటించటం విడ్డూరమన్నారు. త్వరలోనే ఆ ప్రాజెక్టును కూటమి ప్రభుత్వంలో పూర్తి చేస్తామన్నారు.

RK అగ్ని న్యూస్ The Power Of Truth
18 శుక్రవారం , జులై 2025

# ఘనంగా శాసనాల జన్మదిన వేడుకలు







అగ్ని న్యూస్, మార్కాపురం (జూలై 17): టీడీపీ అధికార ప్రతినిధి, దర్శి నియోజకవర్గ పరిశీలకులు శాసనాల వీర బ్రహ్మం జన్మదిన వేడుకలు బుధవారం రాత్రి ఘనంగా నిర్వహించారు. ఎయంసీ మాజీ చైర్మన్ డివి కృష్ణా రెడ్డి, మైనారిటీ నాయకులు షేక్ ఉస్మాన్, అగ్ని మీడియా అధినేత కాళంరాజు రామకృష్ణ, ఆర్కేజే నరసింహ రావు, కందెపు గురువర్ధన్, కుటుంబ సభ్యులు తదితరులు,వీరబ్రహ్మాన్ని దుశ్శాలువాలతో, పూలమాలలతో ఘనంగా సత్కరించి, జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.












Printed, Published & Owned by K.V.RAMANA RAO, APTEL 0548/01/1997 SV Printers - Markapur.(K.Rama Krishna- 9441533080/ 8309890844)